## 4

# మృతుల మధ్యస్థపు స్థితి

*"వేలాడవేయబడిన ఆ నేరస్థులలో ఒకడు ఆయనను దూషించుచు నీవు క్రీస్తువు గదా? నిన్ను నీవు రక్షించుకొనుము, మమ్మునుకూడ రక్షించుమని చెప్పెను. అయితే రెండవవాడు వానిని గద్దించి-నీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా? మనకైతే యిది న్యాయమే; మనము చేసిన వాటికి తగిన ఫలము పొందుచున్నాము గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి ఆయనను చూచి - యేసూ, నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను. అందుకాయన వానితో - నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను" (లూకా 23:39-43).*

మరణ సమయంలో ఆత్మ దేహాన్ని విడిచిపోతుంది. ఆత్మ విడిచిపోయాక,[1] ఈ భౌతిక దేహాన్ని ధరించుకొనదు (2 కొరింథీ. 5:1-8). పేతురు యిలా రాశాడు: "... నేను ఈ గుడారములో ఉన్నంతకాలము ఈ సంగతులను జ్ఞాపకముచేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచుకొనుచున్నాను" (2 పేతురు 1:13, 14). మరణ సమయంలో, ఆత్మ దేహాన్ని విడిచి ఆత్మ సంబంధమైన పరిధిలోనికి ప్రవేశించుతుంది. అతడు - అంటే, అంతరంగ పురుషుడు - తన దేహాన్ని ప్రక్కన పడవేస్తాడు. అతడు తనదైన దేహాన్ని విడిచిపెట్టి, దేహాలు విడిచిపెట్టిన ఆత్మలుండే చోటికి వెళ్లతాడని దీన్నిబట్టి తీర్మానించడమైనది.

ఇట్టి మృతులు బలిపీఠము క్రింద ఉండి ఆ తరువాత సింహాసనాల మీద ఉన్నట్టు ప్రకటనలో యోహాను చిత్రించాడు (ప్రకటన 6:9; 20:4). "వధింపబడినవారి ఆత్మలను" తాను చూచినట్టు చెప్పిన అతని ప్రతిపాదనలో, యింకా ఏమాత్రము తమ దేహాల్లో లేని వారిని గూర్చి అతడు రాస్తున్నట్టు సూచింపబడింది. ఒక "ఆత్మ దేహాన్ని విడిచిపోయిందంటే," పునరుత్థానం కొరకు వేచియుండే మధ్యస్థ స్థితిలోనికి వెళ్లుతుంది. ఆ స్థలంలో ఆత్మలు స్పృహతో ఉన్నాయా స్పృహ లేకనే ఉన్నాయా? వారు తమ స్థితిని మార్చుకొనడానికి గాను వారున్న చోట ఏమైనా చేయగలరా? వారికి మనం సహాయం చేయగలమా? వారు మనకు సహాయం చేయగలరా? తమ పాపములకొరకు తగినంత తాత్కాలిక శిక్ష అనుభవించి, అటు మీదట పరలోకంలో ప్రవేశించునట్లు, వారు పర్గెటోరీలో ప్రవేశిస్తారా? రక్షణకు రెండవ అవకాశం ఉంటుందా?

## షియోల్ మరియు హేడెస్

మరణించినవారు షియోల్‌కు వెళ్లతారని పాత నిబంధన బోధించింది, దానికి క్రొత్త నిబంధనలోని సమాన పదం హెడెస్. షియోల్ (*sheol*) అనే హెబ్రీ పదం, పాతనిబంధనలో 65 సార్లు కన్పిస్తుంది; KJVలో "*hell*" అని 31 సార్లు, "సమాధి" "grave" అని 31 సార్లు, మరియు "*pit*" అని 3 సార్లు తర్జుమా చేయబడింది. *Sheol*ను "hell" అని తర్జుమా చేయడం తప్పు త్రోవ పట్టించినట్టుంది. "నరకము" అంటే నిత్యాగ్ని. షియోల్ అనేది మృతులైనవారు వెళ్లేచోటు. తాను "షియోల్‌కు" వెళ్లతానని యాకోబు అన్నాడు (ఆది. 37:35; NASB, RSV; KJVలోను NKJVలోను "సమాధి" "grave" అని తర్జుమా చేయబడింది). మండుచున్న వేదనకు తాను వెళ్లనైయున్నట్టు తప్పక యాకోబు భావించలేదు. మృతులలోకంలోనికి తాను వెళ్లనైయున్నట్టు అతని భావమైయుంటుంది.

దుష్టులు పాతాళము (Sheol) నకు పోతారని భయపెట్టబడినప్పుడు, దుష్టులు మరణమందు ప్రవేశించే చోటని మాత్రమే కొందరు భావించారు. మనమందరం పాతాళానికి (Sheol) వెళ్లతామన్నట్టుంది (ఆది. 37:35; యెషయా 14:9). దుష్టులకు పాతాళమనే భయము (కీర్తన 9:17; 55:15; సామె. 23:14), మరణమైనతోడనే వారికి శిక్ష ఆరంభమౌతుందని సూచింపబడుతుంది. దీనికి భిన్నంగా నీతిమంతులకు దీర్ఘాయువు దీవెనగా ఎంచబడింది (యెహెజ్కేలు 18:4, 9). ఇది నిజమైనట్టయితే, అటు దుష్టులును యిటు నీతిమంతులును మరణానంతరం అందరు పాతాళమునకు (Sheol) వెళ్లతారని తలంచబడుతుంది.

Sheolకు సమానమైన పదంగా హేడెస్ (*hades*) అని సెప్టూజెంట్[2] కోట్ చేసినప్పుడు క్రొత్త నిబంధనవలె ఉపయోగించింది (కీర్తన 16:10; అపొ. 2:27, 31). *Hades* అనే గ్రీకు పదానికి "మరుగైన" "కన్పించని" అని అర్థం వస్తుంది. (KJVలో "hell" అనియు, అనేక యితర తర్జుమాలలో), క్రొత్త నిబంధనలో 10 సార్లు కన్పిస్తుంది. ఒకసారి మాత్రం, ఖచ్చితమైన చేతి ప్రతుల ఆధారం లేకుండ, వేరుగా "సమాధి" అని తర్జుమా చేయబడింది (1 కొరింథీ. 15:55; KJV) అటు *Sheol* గాని యిటు *hades* గాని ("నరకము") "hell" అని తర్జుమా చేయకూడదు. (Hell) నరకము అనేది మండుచున్న వేదనకరమైన స్థలము. నిత్యమైన బాధింపు లేక "నరకము" అనేదానికి *Gehenna* గ్రీకు పదం వినియోగించబడింది.

## హేడెస్ యొక్క సహజ గుణం

ధనవంతుడు లాజరును గూర్చి తెలిపినప్పుడు పాతాళాన్ని గూర్చి ప్రభువైన యేసు తేటైన చిత్రాన్ని యిచ్చారు (లూకా 16:19–31). ప్రభువు ఒక వాస్తవమైన సంగతి చెప్పినట్టు అందులో చెప్పబడిన ప్రతి విషయాన్ని ఆయన సూచించారు.

అనేక సందర్భాల్లో ప్రభువు ఉపమానాలు చెప్పినప్పుడు, యిది మరియొకదాన్ని "పోలి" యుందని ఆయన చెప్పుతుండేవారు.[3] ఇతర సందర్భాలలో ఆయన ఉపమానాలు

చెప్పినప్పుడు, ఆయన ఉపమానం చెప్పినట్టు ఏ సూచన కన్పించదు; కాని దాని సందర్భము అది ఉపమానమని సూచిస్తుంది.[4] సంభవింపబోవు సంగతులను ఆధారంగా చేసికొని ఆయన ఎల్లప్పుడు ఉపమానాలను చెప్పుతుండేవారు. వాస్తవ విరుద్ధమైనదానిని, నిజము కాలేనిదానిని ఆయన వాటిలో చేర్చియుండలేదు – లాజరు, ధనవంతుని గూర్చి ఆయన చెప్పినది దీనికి మినహాయింపు అని అనుకుంటే తప్పు. ఈ హేతువును బట్టి, లాజరు సంఘటన నిజమైనదిగా మనం అంగీకరింపవలసి యుంటుంది, లేదా కనీసం సంభవింపదగిన సంగతులను ఉదాహరణగా చెప్పినట్టు గుర్తించాలి.

ధనవంతుడు లాజరును సూచించే సంగతులు "నిశ్చయమైన" అని *tis* అనే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది (లూకా 16:19, 20). ఎరిగిన ప్రజలను ప్రత్యేకించి చూప నుద్దేశించి *tis* అనే పదం క్రమబద్ధంగా వాడబడింది. ఇది నిజమని లూకా రచనలోని ఉదాహరణలే చూపుతున్నాయి.[5] నిజముగా జీవించిన యిద్దరు మనుష్యులను గూర్చి ప్రభువు మాట్లాడుతున్నారు. అది ఆయన ఉద్దేశమైయుండకుంటే, ఈ యిద్దరు మనుష్యులను ఆయన సూచించిన *tis* అనే పదం వాడబడింది. లాజరు అనే పేరును ప్రభువు ప్రస్తావించినందున ఆయన నిజమైన వ్యక్తిని సూచించుచున్నట్టుంది. వాస్తవానికి, ఒకని నిజమైన పేరు తెలిసింది ఈ ఉపమానంలోనే.

ఈలాగున, ఈ కథను పరీక్షించుటవలన, హేడెస్ (పాతాళాన్ని) గూర్చిన కొన్ని ప్రశ్నలకు మనం జవాబులు కనుగొనగలం.

(1) నీతిమంతులు దుష్టులు హేడెస్ అను చోటికి వెళ్లతారు. అక్కడ ధనవంతుడును, లాజరు కూడా ఉన్నారు.

(2) విశ్రాంతి లేకుండ శిక్షింపబడుతున్నవారికి ఏలాటి విశ్రాంతి లేదు.

(3) నీతిమంతులు నెమ్మది పొందే చోట ఉన్నారు.

(4) ప్రతి ఒక్కరికి వారెవరో తెలుసు, భూమిమీద ఏమి జరిగిందో ప్రతి ఒక్కనికి జ్ఞాపకముంది.

(5) తమ చుట్టుపట్లనున్నవాటి విషయం అందరు స్పృహ కలిగియున్నారు.

(6) "మహా అగాధము"చే నీతిమంతులు దుష్టులు వేరు చేయబడ్డారు. ఈ మహా అగాధము అటు వారిని యిటు, ఇటు వారిని అటు పోనియ్యకుండ ఉంది.

(7) అందరు ఇతరులతో సంభాషించ గలుగుతున్నారు.

(8) దేహములు లేని లోకంలో ప్రతి ఒక్కడు గుర్తింపగల స్థితిలోనే ఉన్నాడు.

(9) ప్రజలు యింకను భూమిమీద జీవిస్తునే ఉన్నారు. ధనవంతుని అన్నదమ్ములు యింకను భూలోకమందున్నారు.

(10) వారిలో ఎవరును భూమిమీదికి తిరిగి రావడం కాని సంభాషణ కాని జరుపలేదు.

## పరదైసు

హేడెస్ అనేది రెండు వేరైన భాగములుగా విడదీయబడింది (లూకా 16:26). వీటిలో ఒకటి పరదైసు, రెండవది టార్టారస్ (వేదనకరమైన చోటు).

సిలువపైనున్న దొంగకు ప్రభువు యిలా అభయమిచ్చారు: “–నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నా”ననెను (లూకా 23:43). “పరదైసు” అనేది (గ్రీకులో *paradeisos*) అంటే “పార్కు,” శృంగారమైన సౌఖ్యమైయున్న చోటు, అది పరలోకానికి సూచింపవచ్చు (2 కొరింథీ. 12:1–4; ప్రకటన 2:7) లేక, ఈ సందర్భంలో ఉన్నట్టు, నీతిమంతులైన మృతులు వెళ్లే చోటు. క్రీస్తు ప్రభువు దేహం సమాధిలో పెట్టబడినప్పటికిని (లూకా 23:52, 53), ఆయన ఆత్మ హేడెస్‌కు వెళ్లింది (అపొ. 2:27, 31). మరణ సమయంలో ప్రభువు పరలోకానికి ఆరోహణుడు కాలేదు. ఇది ఆయన మరియతో చెప్పిన మాటలలో విదితమైయుంది. “యేసు ఆమెతో నేను ఇంకను తండ్రియొద్దకు ఎక్కిపోలేదు గనుక నన్ను ముట్టుకొనవద్దు” (యోహాను 20:17). ఇందునుబట్టి సిలువపై క్రీస్తును దొంగయు చనిపోయినప్పుడు, హేడెస్‌లో పరదైసు అనే రమ్యమైన విశ్రాంతి స్థలానికి వెళ్లారని మనం తీర్మానించవచ్చు.

లూకా 16:22లో “అబ్రాహాము రొమ్ము” అనే ప్రయోగం పరదైసుకు సమ పదంగా భావించాలి. మరణమందు నీతిమంతులు పరదైసు వెళ్లతారు. అబ్రాహాముకు లాజరు పట్ల ఉన్న ప్రేమను వ్యక్తపరచేదే “అబ్రాహాము రొమ్ము.” పేదవాడు తన గొర్రెపిల్లను కౌగిట పెట్టుకొన్నాడని నాతాను అనడంలో (2 సమూ. 12:3), ఆ గొర్రెపిల్లపై తన ప్రేమను ఆప్యాయతను కనుపరచాడని సూచించాడు. ప్రభువు ప్రేమించే శిష్యుడు ఆయన రొమ్మున ఆనుకొనువాడనడంలో (యోహాను 13:23), ఆ శిష్యుని పట్ల ఆయన ప్రేమకు అది సూచనయైయుంది. “తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే” అంటూ ప్రభువును సూచించారు (యోహాను 1:18). ప్రభువువారి పట్ల తండ్రికి ఉన్న ప్రేమ వ్యక్తపరచబడింది. అబ్రాహాముచే, అనేకమంది యూదులు ఎదురుచూచినట్టు, ధనవంతుడు ప్రేమించబడి గౌరవించబడలేదు కాని పేద లాజరుకు అబ్రాహాము యొక్క అంగీకారం లభ్యమయ్యింది.

**టార్టారస్**

హేడెస్‌లో పరదైసు, టార్టారస్ అనే రెండు భాగాలుగా “మహా అగాధము” విడదీసింది, టార్టారస్ వేదన బాధ ఉండే చోటు. *Tartaros* అనే గ్రీకు పదం KJVలో NASBలో “hell” (నరకము) తర్జుమా చేయబడింది, క్రొత్తనిబంధనలో ఒక్కసారే కన్పిస్తుంది. “దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళలోకమందలి కటిక చీకటిగల బిలములోనికి తోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను” (2 పేతురు 2:4). ఆ దేవదూతలు అక్కడనుండి అనీతిమంతులు శిక్షింపబడే “నిత్య అగ్నిలోనికి” మార్చబడతారు (మత్తయి 25:41). మరణించినప్పుడు దేహాలు కోల్పోయిన అవిధేయుల ఆత్మలు అక్కడ బంధింపబడియున్నాయి (1 పేతురు 3:19, 20). నోవహునందున తన ఆత్మద్వారా (1 పేతురు 1:11), నోవహు నోటిని ఆయన వాడుకొని (2 పేతురు 2:5), నోవహు కాలంలో ఉన్న కొందరికి ప్రభువు ప్రకటించారు. వారు ఆ సందేశాన్ని నిరాకరించినందున, వారి ఆత్మలు టార్టారస్‌లో బంధింప బడియున్నాయి. పేతురు తన రెండవ పత్రిక రాసే సమయానికి అవి అక్కడే ఉన్నాయి. మోషే కీర్తనలో Sheolలోని ఈ భాగం ప్రస్తావించబడింది: “నా కోపము రగులుకొనును

పాతాళాగాధమువరకు అది దహించును" (ద్వితీయో. 32:22). Sheol యొక్క దిగువ భాగము tartarus.

## కొన్ని అపార్థాలు

మృతుల స్థితికి సంబంధించి పలురకాలైన అపార్థాలున్నాయి.

మొదటిది, "ఇతర మనుష్యుల దేహాల్లోనికో, జంతువులు లేక భౌతిక వస్తువులలోనికో ఆత్మలు – పరకాయ ప్రవేశం చేస్తాయంటారు." మరల మరల చనిపోడానికి మనం తిరిగి భూలోకానికి రాము. "మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" హెబ్రీ. 9:27 అనే లేఖనముల వంటి ఉపదేశాన్ని అది అతిక్రమిస్తుంది. మృతులను గూర్చి యిలా రాయబడింది: "సూర్యుని క్రింద జరుగువాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతు లేదు" (ప్రసంగి 9:6). భూమిమీద మనకు ఉండేదంతా ఒక జీవితకాలమే; ఆ మీదట మనం ఆత్మ సంబంధమైన పరిధిలోనికి చేరుకుంటాం. ఆపై యికనెన్నడు భూసంబంధమైన ఉనికి ఉండదు.

మరొక అపార్థం: "మృతుల పునరుత్థానంవరకు ఆత్మ నిద్రిస్తుంది లేదా ఉనికిలో లేకుండ పోతుంది" అనేది. యోహాను 11:11–13, 1 థెస్స. 4:14, 15ల్లో "నిద్రించుట" అనేది మరణానికి సంబంధించి ఉపయోగింపబడినా, దేహము యొక్క స్థితి, అది కన్పించే విధానాన్ని గూర్చి మాత్రమే చెప్పబడింది. దేహము యొక్క మరణము వ్యక్తికి అంతం కాదని, మరణానంతరం జీవితం కొనసాగుతుందని – నిద్రించుచున్న వ్యక్తికి నిద్ర అంతం కాదని, మరణానంతరం జీవితం కొనసాగుతుందని – నిద్రించుచున్న వ్యక్తి జీవించుతునే ఉన్నట్టు సూచించడానికి "నిద్ర" అనేది విశేషణముగ ఉపయోగింపబడింది.

నిద్రించుచున్నందున మృతులైనవారికి ఏమియు తెలియదని ప్రసంగి 9:5, 6ను ఉపయోగించేవారికి, లేక ఉనికిలోనే లేకుండ పోతారనే వారు లేఖనాలను తప్పుగా వర్తింపజేస్తున్నారు. ఈ జీవితానికిని మృతులకు గల సంబంధాన్ని గూర్చి మాత్రమే రచయిత చర్చించుచున్నాడు. ఇక్కడేమి జరుగుతుందో మృతులకు తెలియదు మరియు వారు భూసంబంధమైన ఏ బహుమానాన్ని పొందరు. వారున్న స్థలంలో ఏమి జరుగుతుందో వారికి తెలుసు, మరియు మృతులు అదృశ్య లోకంలో ఉన్న సంగతులను వారు పంచుకుంటారు (లూకా 16:19–31). ఈ జీవితకాలం గతించిన తరువాత వారు బహుమానం పొందుతారు లేక శిక్షింపబడతారు (2 కొరింథీ. 5:10; మత్తయి 25:46).

మూడవ అపార్థము: "ఏదో ఒక మీడియమ్ ద్వారా మృతులు సజీవులతోను, సజీవులు మృతులతోను సందేశం పంపుకుంటారు" అనేది. దీని స్పిరిటిజమ్ అని అంటారు. ఈలాటి పనులు చేస్తామనేవారు బైబిల్లో తీవ్రంగా విమర్శింపబడ్డారు.[6] ధనవంతుని సహోదరులతో మాట్లాడడానికి లాజరు పంపబడలేదు (లూకా 16:27–31). ఇక్కడ ఏమి జరుగుతుందో మృతులకు ఏమియు తెలియదు; భూమిమీద జరిగే యిక దేనియందును వారికి ఏ పాలి భాగము లేదు.

మరొక అపార్థము: "మృతులకు 'పరిశుద్ధులకు' లేక యితరులకు ప్రార్థించడం

వలన మనకు సహాయం లభిస్తుందనేది.” ప్రభువైన యేసే మనకు సహాయకులు (హెబ్రీ. 4:15, 16) ఆయన మాత్రమే మనకు మధ్యవర్తి (1 తిమోతి 2:5), చనిపోయిన మరి యింకెవరో కాదు. ఆయన మన బలహీనతల విషయమై దయగలిగి సమయోచితమైన సహాయము చేయగలవాడైయున్నాడు (హెబ్రీ. 2:17, 18; 4:15, 16).

ఇంకను మరో అపార్థము: “ఈ జీవితకాలం గడిచిన పిమ్మట రక్షింపబడడానికి మరొక అవకాశం ఉందనేది.” ఈ జీవితం తరువాత నీతిమంతులు దుష్టులకు మధ్య మహా అగాధముంచబడినట్లు క్రీస్తు ప్రభువు తెలియజేశారు. ఏ ఒక్కడు కూడ ఒక చోటనుండి మరియొక చోటికి దాటి పోజాలడు. ఈ దేహమందు జరిగించిన కార్యములపై మన తీర్పు ఆధారపడియుంటుంది (2 కొరింథీ. 5:10). ఇందును బట్టి, మన దేహాలు విడుచుట తోడనే మన గమ్యాలు ముద్రించబడ్డాయి. తమ పాపములలోనే ఉండి చనిపోయినవారు క్రీస్తు ప్రభువు సముఖానికి రాలేరు (యోహాను 8:21). గనుక, “ఇదే రక్షణ దినము” (2 కొరింథీ. 6:2).

మరణానంతరం పర్‌గెటొరీ ఉంటుందని, “తీర్పు దినంవరకు ఆత్మలు అక్కడ వేచి ఉంటాయని” యింకో అపార్థముంది, ఈ సిద్ధాంతం ప్రకారం, పాపాలు క్షమింపబడినా, పాపి తన పాపములకు సంపూర్ణ శిక్షను భరించి, పరలోకానికి వెళ్లతగినవాడై యుండడానికి తాత్కాలికమైన శిక్ష అనుభవించవలసిందేనట. ఈ జీవితకాలంలో తగిన శ్రమలనుభవించక పోయినట్టయితే, పాపి పర్‌గెటొరీలో దాన్ని అనుభవించాలట. ఒకని దోషపు పరిమాణాన్ని బట్టి ఆ శిక్షయొక్క పరిమాణము, కాలపరిమితి ఆధారపడి యుంటుందట. సత్క్రియలు, పలురకాలైన శిక్షకు మన్నింపులు, “సెయింట్స్” యొక్క సహాయ చర్యలు ఆత్మ పర్‌గెటొరీలో ఉండే కాలాన్ని తగ్గించుతుందట.

పర్గెటోరీ అనే సిద్ధాంతం పాత క్రొత్త నిబంధనలలో కన్పించదు – అపొక్రిఫా అనే దైవ ప్రేరేపితం కాని దానిలో, అందరిచే నిరాకరింపబడి, కేవలం రోమన్ కథోలికుల బైబిల్లో మాత్రమే యిది చేర్చబడింది. “వారి పాపములనుండి విడిపింపబడేలా మృతులు కొరకు ప్రార్థించడమనేది పరిశుద్ధమైనది ఆరోగ్యకరమైన భావనయైయుంది” అనే వాక్య భాగం వారి గ్రంథంలో ఉంది (2 మెక్కబీ 12:46)[7]. Robert C. Broderick పర్గెటరీని యిలా నిర్వచించాడు: “గతంలో క్షమింపబడిన పాపముల కొరకైన శిక్షను పొందే స్థితియు స్థలమునైయుంది. మరియు మారుమనస్సు పొందని విషపూరితమైన పాపములను కృపయొక్క స్థితిలో చనిపోయిన వ్యక్తియొక్క ఆత్మనుండి శుద్ధీకరించబడి ఆత్మనేరుగా పరలోకం పోవునట్లు సిద్ధపరచే స్థలమైయుంది.”[8] క్రీస్తు యొక్క సిలువ మరణం చాలునదైయున్న స్థితినుండి ఈ సిద్ధాంతం తొలిగిస్తుంది (1 పేతురు 1:18–20) మరియు పరలోకం వెళ్లడానికి మానవ సత్క్రియలు, మానవ శ్రమానుభవం అవసరమని తెలుపుతుంది – ఈ సిద్ధాంతాన్ని బైబిలు త్రోసి పుచ్చుతుంది (ఎఫెసీ. 2:8; తీతు 3:5). పాతాళంలో ఉంచబడిన మహా అగాధం దాటజాలనిది అన్న క్రీస్తు ఉపదేశాన్ని (లూకా 16:22–26) కూడా ఈ సిద్ధాంతం వ్యతిరేకిస్తుంది.

ఏడవ అపార్థం: “మృతుల కొరకు జీవించుచున్నవారు బాప్తిస్మం పొందవచ్చుననే భావం ఉంది.” ఈ సిద్ధాంతం 1 కొరింథీ. 15:29 మీద కట్టబడింది. అది కష్టమైన

లేఖన భాగమే! "ఇట్లు కానియెడల మృతులకొరకై బాప్తిస్మము పొందు వారేమి చేతురు? మృతులేమాత్రము లేపబడని యెడల మృతులకొరకు వారు బాప్తిస్మము పొందనేలా?" ఈ సెట్టింగులో పౌలు పునరుత్థానం పట్ల వాదించుతున్నాడు. ఈ జీవితకాలం తరువాత విషయాలను నమ్మే కొందరిని అతడు చూపుచున్నాడు. చనిపోయినవారి కొరకు బాప్తిస్మం పొందే ఆచారాన్ని అతడు సూచించినట్టయితే, ఆ ఆచారాన్ని అతడు అంగీకరించలేదు గాని మరణానంతరం కొందరికున్న విశ్వాసాన్ని అతడు సూచించడానికి దీన్ని ఉపయోగించాడు. తమ పాపములయందు చనిపోయినవారికి బైబిలు ఎట్టి నిరీక్షణను ప్రసాదింపలేదు, కాని వారు పరలోకం వెళ్ల లేరన్న సంగతిని స్పష్టం చేస్తుంది (యోహాను 8:21). మరలా అంటున్నా, దుష్టులకు, నీతిమంతులకు మధ్యనున్న అగాధము దాటజాలనిది.

1 కొరింథీ, 15:29కి యితర వ్యాఖ్యానాలు చేసారు. ప్రజలకు కాకుండ "మరణ" స్థితికి దీన్నివర్తింప జేయవచ్చునని కొందరు అభిప్రాయపడ్డారు. క్రీస్తు ప్రభువు "మృతులలో నుండి లేపబడినట్టు" పౌలు ప్రకటించాడు (1 కొరింథీ. 15:12), అంటే, ఆయన మృతులలోనుండి లేచాడనే భావంతో *huper* అనే గ్రీకు షష్ఠీ విభక్తితో "కొరకు" అనే భావంతో తర్జుమా చేయవచ్చు (అపొ. 9:16; ఫిలిప్పీ. 1:29; 2 థెస్స 1:5). "దాన్ని బట్టి" అనే అర్థం రావచ్చు. మరణమునుబట్టి అనేకమంది క్రైస్తవులు బాప్తిస్మం పొందారని పౌలు చెప్పియుండవచ్చు వారు లేవనట్టయితే, వారి బాప్తిస్మములో విలువ ఏమి ఉంటుంది? ఈ లేఖన భాగాన్ని గూర్చి W. H. T. Dau యిలా రాశాడు,[9]

> ఆది క్రైస్తవ సంఘాల్లో ఆలాటి ఆచారామున్నట్టు చరిత్రనుండి మనకు ఏ రుజువులేవు. *hyper* అనే గ్రీకు పదం ఒకానొక కార్యం జరిగించడానికి ఒక వ్యక్తికి ఉద్దేశం కలిగియుండవచ్చు. ఈ సందర్భంలో, మృతునివలన కలిగింపబడింది. అంటే, వారు లేస్తారనే మేరకు మృతులచే (అది కలిగింపబడింది). సందర్భంలో దాని అర్థం యిదై యున్నట్టు చూపుతుంది: తీర్పుపొందునట్లు మృతులు లేపబడతారనే ఎదురు చూపుతో ఒక వ్యక్తి బాప్తిసం కోరినట్టయితే, మృతులు లేపబడని పక్షంలో అతని బాప్తిస్మం విలువలేనిదై ఉంటుంది.

మరొక అపార్థము: "మనము ఏమి చేస్తున్నామో మృతులైన మన ప్రియులు గమనిస్తున్నారనేది." గతించిపోయిన తమ ప్రియులు తమ ప్రవర్తనను బట్టి అక్కర కలిగియుంటారు లేక ఆశ్చర్య పోతూ ఉంటారని కొందరు భయపడతారు. ఈ హేతువు చేత, వీరు వారితో మాట్లాడ ప్రయత్నిస్తూ ఉంటారు, వారిని ఆనందింపజేయడానికి ఏమి చేయాలో అని వీరు చింతిస్తూ ఉంటారు. ఏదియెలాగున్నా, భూమిమీద ఏమి జరుగుతుందో మృతులైనవారికి ఏమియు తెలియదు.

చివరికి అపార్థము తీర్పుకు అవసరమే లేదట. "పాతాళంలో నీతిమంతులు దుష్టులు యింతకు ముందే వేరు చేయబడుతూ ఉంటే, తీర్పు దినం యొక్క అవసరమే లేదని వారు అభిప్రాయపడతారు." తనవారు ఎవరో ప్రభువుకు ముందే తెలుసు (యోహాను 10:14, 27; 2 తిమోతి 2:19). తీర్పు దినాన మనం పరలోకానికే వెళ్లతామో, లేక నరకానికే వెళ్లతామో ప్రభువు తలంచబోవడం లేదు. ఆ సమయంలో మన రికార్డులను

చూచి తీర్పును ప్రకటిస్తారు (మత్తయి 25:31–46).

## ముగింపు

మృతులైనవారు దేహములులేని ఆత్మలైయుండి, పాతాళంలో–అంటే అటు పరదైసులోనో, లేక వేదనకరమైన స్థలములోనో వేచియుంటారు. మృతుల పునరుత్థానం జరిగే దినంవరకు వారి మధ్య మహా అగాధం నియమించబడింది. వారు యింత వరకు అటు పరలోకానికి ఎక్కిపోయినవారు కారు (అపొ. 2:34) యిటు నరకానికి దిగిపోయినవారూ కారు. సమయము యింకను ఉండగా, చనిపోయి ఈ మధ్యస్థపు స్థితిలో నిలిచి యుండునట్లు సిద్ధపడదాం (2 కొరింథీ. 6:2).

హేడెస్ (షియోల్)




సూచనలు

[1]మరణ సమయములో, ఆది. 35:18 ప్రకారం, శరీరంనుండి ఆత్మ ఎలా వెడలి పోతుందో ప్రాణం కూడ అలాగే పోతుంది. ప్రసంగి 12:7 మరియు యాకోబు 2:26లో కూడా కన్పిస్తుంది. ఎక్కువ సమాచారం కొరకు శరీరము, ప్రాణము, ఆత్మలను పాఠాన్ని చూడు. [2]72 మంది పండితులచే ఐగుప్తులోని అలెగ్జాండ్రియాలో క్రీపూ. 300–200 మధ్య కాలంలో హెబ్రీలోనుండి గ్రీకులోనికి చేయబడిన పాత నిబంధన తొలి తర్జుమా సెప్టూజంట్. [3]మత్తయి 7:26; 11:16; 13:31, 33, 44, 45, 47, 52లను చూడు. [4]లూకా 10:30–37; 15:3–7, 8–10, 11–32లను చూడు. [5]లూకా 1:5; 6:1; 7:2, 41; 8:2, 27; 9:57; 11:1, 27, 37; 12:16; 13:6, 31; 14:1, 2, 16; 15:11; 16:1లను చూడు. [6]నిర్గమ. 22:18; లేవీ. 19:26, 31; 20:6; ద్వితీయో. 18:11; 2 రాజు 21:6; 23:24; యెషయా 8:19, 20. [7]క్రీ.పూ. 166–40 మధ్య స్వాతంత్ర్యమునకై యూదుల పోరాటపు చరిత్ర కలిగి యున్నది అపొక్రిఫాలోని రెండు మక్కబీల రచనలు. [8]Robert C. Broderick, “Purgatory,” *Concise Catholic Dictionary* (St. Paul, Minn.: Catechetical Guild Educational Society, 1943), 143. [9]W. H. T. Dau, “Baptism,” *The International Standard Bible Encyclopedia*, vol 1, ed. G. W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 426.